

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శుక్రవారం 18, జూలై 2025 పేజీలు - 8

# జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలకు రంగం సిద్ధం

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 73 జెడ్పిటిసిలు, 76 ఎంపీటీసీలు
- కొత్తగా పెరిగిన 2 జడ్పీ టీసీలు, 4 ఎంపీ టీసీలు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- ఎన్నికలకు సిద్ధమవుతున్న ప్రభుత్వం




ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం జడ్పిటిసి, ఎంపీటీసీల స్థానాలను ఖరారు చేస్తూ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలోనే స్థానిక సంస్థల షెడ్యూల్ విడుదల చేయనున్న నేపథ్యంలో ప్రభుత్వం జిల్లాల వారీగా స్థానాలను ఖరారు చేసి జాబితాను విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి జిల్లా అధికారులకు ఆదేశాలు సైతం అందినట్లు తెలిసింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 73 జెడ్పి, 766 ఎంపీటీసీ స్థానాలను వెల్లడించింది. సూర్యాపేట జిల్లాలో 23 జెడ్పిటిసి, 235 ఎంపీటీసీ స్థానాలు, నల్గొండ జిల్లాలో 33 జెడ్పిటిసి, 353 ఎంపీటీసీ స్థానాలు కాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 జడ్పిటిసి, 178 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు జిల్లా యంత్రాంగం ప్రకటించింది. స్థానిక సంస్థల ఎన్నికలు ఈ నెల చివరిలో లేదా వచ్చేనెల మొదటి వారంలో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే మొదలు ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. ఎన్నికల కమిషన్ కూడా ఐదు దఫాలుగా ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. అదేవిధంగా ప్రభుత్వం రిజర్వేషన్లు ప్రకటించి వివరాల అందిస్తే వెంటనే ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడా సిద్ధంగా ఉంది. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం జడ్పిటిసి, ఎంపీటీసీ స్థానాల లెక్కలు తేల్చింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూడు జిల్లా పరిషత్తులు 73 జిల్లా ప్రాదేశిక సభ్యులు, 766 ఎంపిటిసి స్థానాలు ఉన్నట్లు లెక్క తేల్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వానికి శాసనసభ తీసుకున్న నిర్ణయాన్ని ఆమోదించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం కోరిన విషయం తెలిసింది. కానీ ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకోకపోవడంతో ఆర్డినెన్స్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని దేశంతో ప్రభుత్వం ఆర్డినెస్ కోసం ప్రతిపాదనలను రాష్ట్ర గవర్నర్‌కు పంపించింది. ప్రభుత్వం పంపిన ఫైల్ ను గవర్నర్ ఆమోదిస్తూ సంతకం చేస్తే రిజర్వేషన్లపై కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వం కూడా గవర్నర్ నిర్ణయం కోసం చూస్తున్నారు. ఆశావాహులు మాత్రం అప్పుడే గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలుపెట్టినట్లు కనిపిస్తుంది. జెడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థుల కోసం అధికార, ప్రతిపక్ష పార్టీలు అభ్యర్థుల ఎంపిక వేటలో ఉన్నట్లు గ్రామాలలో హడావుడి మొదలైంది. జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల అనంతరం గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నట్లు ఎన్నికల కమిషనర్ తెలియజేయడంతో పల్లెల్లో ఎక్కడ చూసినా ఆశవాహుల ఎన్నికల సందడి మొదలైంది.

భూమిని కబ్జా చేస్తున్నాడని పురుగుల మందు డబ్బాతో

## సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మాజీ సర్పంచ్ నిరసన

అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ ః మండలంలోని మొల్కచర్ల గ్రామ మాజీ సర్పంచ్ దైద వెంకయ్యతో పాటు ఆయన కుటుంబ సభ్యులు తమ భూమిని రామకోటి అనే వ్యక్తి కబ్జా చేస్తున్నాడని గురువారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట పురుగుల మందు డబ్బాతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవిదేవులపల్లి మండల తహసీల్దార్ కబ్జాదారునికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాడ ని బాధితులు ఆరోపించారు. సబ్ కలెక్టర్ ఈ విషయంపై పూర్తి విచారణ చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



## నల్గొండ సబ్ రిజిస్ట్రార్ రఘువర్ధన్ సస్పెండ్

నల్గొండ, మేజర్‌న్యూస్ : నల్గొండ రిజిస్ట్రేషన్ ఆఫీసులో సబ్ రిజిస్ట్రార్గా విధులు నిర్వర్తిస్తున్న రఘు వర్ధను రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అక్రమ ఆస్తుల విషయంలో రిజిస్ట్రేషన్ చేయించి అక్రమాలకు పట్టుపడినట్లు అధికారుల విచారణ తేలడంతో ఉన్నతాధికారులు సస్పెండ్ చేస్తూ చేశారు. సబ్ రిజిస్ట్రార్ రఘువర్ధన్ గతంలో అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటుండగా, దర్యాప్తు చేసినట్లు పేర్కొన్నారు.

## ఇక పై సంక్షేమ వసతి గృహాలలో ఫేస్ రికగ్నిషన్ యాప్ అమలు

నల్గొండ జిల్లా బ్యూరో



సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదైతే సంబంధిత అధికారులను ఉద్యోగం నుండి తొలగిస్తాం. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరిక. ఇక పై జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో ఫేస్ రికగ్నిషన్ యాప్‌ను అమలు చేస్తామని, వార్డెన్లు ఫేస్ రికగ్నేన్షన్ యాప్‌లో రానట్లయితే అలాంటి వారి జీతాన్ని నిలిపివేస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. ఫుడ్ పాయిజన్ కేసులు నమోదైతే సంబంధిత ఉద్యోగులను ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించేందుకు వెనకాడబోమని హెచ్చరించారు. గురువారం ఆమె ఉదయాదిత్య భవన్‌లో అన్ని సంక్షేమ శాఖల అధికారులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులు, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. హాస్టళ్లలో విద్యార్థులు అనారోగ్యం పాలు కాకుండా వార్డెన్లు వారిని సొంత పిల్లలుగా చూడాలని, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో పేద పిల్లలే ఉంటారని, ధనవంతుల పిల్లలైన పేద పిల్లలైనా ఒకటే అనే భావనతో సంక్షేమ వసతి గృహాల అధికారుల పనిచేయాలని, వార్డెన్లు తప్పనిసరిగా జాబ్ చార్ట్ పాటించాలని, ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఉదయం నుండి రాత్రి వరకు హాస్టల్‌లో ఉండాలని, కార్య స్థానాలలో నివసించాలని, తప్పనిసరిగా మెనూ పాటించాలని, సంబంధిత రీజినల్ కో-ఆర్డినేటర్లు జిల్లాలో విస్తృతంగా పర్యటించి కేజీబీవీ పాఠశాలలను, కళాశాలలను తనిఖీ చేయాలని, అన్ని హాస్టళ్లు, కేజీబీవీలలో స్టాక్ రిజిస్టర్లు నిర్వహించాలని, ఇకపై హాస్టల్లల్లో ఫేస్ రికగ్నిషన్ పద్ధతిని అమలు చేయడం జరుగుతుందని, ఎవరైనా ఫేస్ రికగ్నిషన్ యాప్‌లో అందుబాటులో లేకుంటే తప్పనిసరిగా వారి జీవితాన్ని నిలిపివేస్తామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు వారి పరిధిలోని అన్ని హాస్టళ్లను సందర్శించి పారిశుధ్యలోపం లేకుండా చర్యలు తీసుకోవాలని, అన్ని హాస్టల్లో డస్ట్ బిన్లు ఏర్పాటు



చేయాలని, ప్రతి కేజీబీవీ, రెసిడెన్షియల్ స్కూలు, హాస్టళ్లల్లో ఏఎన్ఎంలు తప్పనిసరిగా జాబ్ చార్ట్ నిర్వహించాలని, అత్యవసర మందులను సిద్ధంగా ఉంచుకోవాలని, డ్రైనేజీ సమస్య రాకుండా సోక్ పిట్లు నిర్మించాలని, ఫుడ్ పాయిజన్ కేసులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితులలో పర్యవేక్షణ లోపం ఉండ రాదని, ముందస్తు అనుమతి లేకుండా ఎవరు విధులకు గైర్హాజరు కావద్దని, జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా ఫుడ్ పాయిజన్ కేసులు నమోదు అయితే సంబంధిత హాస్టల్ వార్డెన్లు, ప్రిన్సిపల్‌లు, సంబంధిత రీజినల్ కో-ఆర్డినేటర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఉద్యోగం నుండి తొలగిస్తామని హెచ్చరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,

మిగతా 2లో

# కాపుగల్లు పిఏసిఎస్ సర్వసభ్య సమావేశం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సర్వసభ్య సమావేశం గురువారం చైర్మన్ నంబూరు సూర్యం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశములో కార్యవర్గ సభ్యులు సంఘ అభివృద్ధికి సంబందించిన విషయాలు చర్చించినట్లు సూర్యం తెలిపారు. కమిటీ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు కాపుగల్లు,రెడ్లకుంట గ్రామాల రైతులకు, వృత్తి పని వారికి, చిరువ్యాపారులకు కావలసిన పంట ఋణాలు, దీర్ఘకాలిక ఋణాలు, స్వయం ఉపాధి ఋణాలు మొత్తము కలుపుకొని ఎనిమిది కోట్ల రుపాయలు వరకు ఇచ్చినట్లు తెలిపారు.అదే విదముగా రైతులకు అవసరమైన ఎరువులు,విత్తనములు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచి రైతులకు ఇబ్బంది కలగకుండా చూసామన్నారు. కార్యవర్గ సభ్యులు సహకారంతో సంఘ అబివృద్ధి జరిగిందన్నారు. ఈ సమావేశములో సంఘ సభ్యులు నల్లూరి రమేష్, ముత్తవరపు వీరయ్య, గుండెబోయిన వీరబాబు, మల్లెల రోశయ్య, బాలెబోయిన వెంకటేశ్వర్లు, మల్లెల ఆదినారాయణ, జిల్లా వెంకటేశ్వర్లు, ఏజండ్ల సులోచన, పొలంపల్లి అచ్చమ్మ సంఘ సెక్రటరీ జానీమియా, సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 100% విజయం సాధించాలి

### - బద్దం వాసుదేవ రెడ్డి



భువనగిరి రూరల్, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని సితార ఫంక్షన్ హాల్‌లో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ సమావేశం బద్దం వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిగా జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ జిల్లా ఇంచార్జ్ చంద్రిక, యశ్వంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బద్దం వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలని 100% సీట్ లో కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా పనిచేయాలని యోజన కాంగ్రెస్ కార్యకర్తలకు యువజన కాంగ్రెస్ పార్టీ క్యాడర్ పూర్తిగా స్థానిక సంస్థ ఎన్నికల్లో సీట్లు పూర్తిగా కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా సైనికుల్లాగా ముందుండి పని చేయాలని క్యాడర్ పూర్తిగా వారి వారి బాధ్యతలకు న్యాయం చేయాలని జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టాలని మహిళా సదస్సులు నిర్వహించాలని వైట్ టీ షర్ట్ క్యాంపెనింగ్, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచార కార్యక్రమాలు, కేంద్ర మతతత్వ బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కార్యక్రమాలు చేపట్టాలని బూత్ స్థాయి సభ్యుల నుంచి పార్టీ కోసం కష్టపడి పని చేయాలని అన్నారు. యువజన కాంగ్రెస్లో పనిచేసే వారికి ప్రమోషన్లు పనిచేయని వారికి డిమోషన్లు కచ్చితంగా ఉంటాయని, క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్, పుట్ట గిరీష్,గూడూరు నిఖిల్ రెడ్డి, ఆలేరు అసెంబ్లీ అధ్యక్షుల మంగా కిరణ్, జిల్లా ఉప అధ్యక్షులు బత్తిని వరుణ్ గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు ఏడుమేకల మహేష్ దయ్యాల శ్రీశైలం, మాచర్ల వినయ్,బూరన్,అసెంబ్లీ ఉప అధ్యక్షులు చేకూరి బాలకృష్ణ, లకావత్ సురేష్,వోరిచర్ల బాలు,సందీప్,ప్రధాన కార్యదర్శులు కొంతం నవీన్,పుట్ట శివ ఉడుత కార్తీక్,రుద్ర చందు,గణేష్ రెడ్డి బత్తిని నగేష్,బుగ్గ ఉదయ్,మండల అధ్యక్షులు కనుకుంట్ల కొండల్, కొలను నిఖిల్ రెడ్డి, మైసోళ్ల ప్రవీణ్, గ్యార సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# నగదు బదిలీ పథకాన్ని వెంటనే ప్రారంభించాలి

### - పాక జహంగీర్



భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : గత బిఆర్ఎస్ ప్రభుత్వం గొర్రెలకు 25 శాతం లబ్ధిదారుని వాట, 75% ప్రభుత్వ వాటాతో గొర్రెలను కొనుగోలు పథకం అమలు చేసిందని, మునుగోడు ఉప ఎన్నికలలో నగదు బదిలీ పథకంగా మార్చిందని గుర్తు చేస్తూ, నగదు వదిలి పథకాన్ని వెంటనే ప్రారంభించాలని గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం మండల కార్యదర్శి, శ్రీ గోపాలకృష్ణ సంఘం గ్రామ అధ్యక్షులు పాక జహంగీర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గౌస్ నగర్ గ్రామంలో గొర్రెల కాపరుల మంద వద్ద జిల్లా మహాసభల పోస్టర్ను ఆవిష్కరించి, మాట్లాడారు. రాయగిరిలోని లింగ బసవ గార్డెన్లో 22, 23 తేదీలలో నిర్వహించే మూడవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. గత 8 నెలలుగా పశు వైద్యశాలలకు మందుల సరఫరా నిలిచిపోయిందనీ, రెండో విడత నగదు బదిలీ ద్వారా అమలు చేయాలని ప్రమాదాలు పకృతి వైపరీత్యాలు రోగాలు కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెలకు పదివేల రూపాయలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, గొర్ల కాపారులకు ఉచిత బీమా 10 లక్షల రూపాయలకు ఎక్స్గ్రేషియా పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు గొర్ల రాములు, పాక యాదయ్య, గొర్ల ఐల్లయ్య, పాక కిష్టయ్య, కొమ్ము భీమయ్య, పాక పర్వతాలు, భూషబోయిన నరేందర్, గొర్ల మహేందర్, పాక శ్రీకాంత్, రాజులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు వెంటనే నీటిని విడుదల చేయాలి

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : వానకాలం సీజన్ ముంచికొచ్చిందని సాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు వెంటనే నీటిని విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయకట్టు పరిధిలో రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని ఇప్పటికే దుక్కిలు దున్ని,నారుమల్లు వేసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. బోర్లు బావుల కింద ఇప్పటికే నార్లు వేసుకున్నారని చెప్పారు. ప్రస్తుతం ఆయకట్టు పరిధిలోని చెరువులు, కుంటలు, కాలువలు ఎండిపోయి ఉన్నాయని నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని దీని వలన భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. ప్రస్తుతం ఎడమ కాలుకు నీటిని విడుదల చేసినట్లయితే ఆయకట్టు పరిధిలో రైతులు నాట్లు వేసుకుంటారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే నీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన చేయాలని షెడ్యూలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు నాణ్యమైనవి అందుబాటులో ఉంచాలని సూచించారు. పంటలు సాగు చేసుకున్నందుకు అవసరమైన రైతు భరోసా, రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, తిరుపతి రామ్మూర్తి, అప్పారావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఇక పై సంక్షేమ వసతి గృహాలలో ఫేస్ రికగ్నిషన్ యాప్ అమలు

(మొదటిపేజీ తరువాయి)

స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, శ్రీదేవి, రమణారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, ఆయా సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, డీఈవో బిక్షపతి, ఫుడ్ సేఫ్టీ అధికారి శివ శంకర్ రెడ్డి తదితరులు మాట్లాడారు.

### భోదిధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్

# నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని బోధిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారాన్ని గురువారము ఈపూరి ముత్యాలు, సంగెం చంద్రయ్య, కొయ్యడ సంధ్యా కాశీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షులుగా సీత భాస్కర్, ఉపాధ్యక్షులుగా కొయ్యడ లింగస్వామి, కడవేరు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా చింతల రామకృష్ణ, సహాయ కార్యదర్శిలుగా దొర్నాల బాలరత్నం, రణం రాజశేఖర్, కోశాధికారిగా కొండమడుగు మల్లేష్, ప్రచారకార్యదర్శిగా సిరిమల్లె పరమేష్, సాంస్కృతిక కార్యదర్శిగా వనం వెంకటేష్, యోగా ఆర్గనైజర్‌గా బావండ్ల రాజు, కార్యవర్గ సభ్యులుగా దోర్నాల బాల్ రాజ్, వీడేం విష్ణు, కాటిక ఐలయ్య, సీత జగదీశ్, పెండెం బానుప్రకాష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యోగా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రధమ భూ దాత

# వేదిరే రామచంద్రారెడ్డి జయంతోత్సవాలు

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదానోద్యమానికి నాంది పలికిన ప్రథమ భూదాత వెదిరే రామచంద్రారెడ్డి జయంతోత్సవాలను గురువారము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత సర్వోదయ మండల్ అధ్యక్షుడు వెదిరే అరవింద రెడ్డి, రాష్ట్ర సర్వోదయ మండల్ అధ్యక్షుడు తూపునూరి కృష్ణ గౌడ్, వెదిరే సాగర్ రెడ్డి హాజరై భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని టూరిజం పార్కులోని వెదిరే రామచంద్రారెడ్డి, ఆచార్య వినోబాభావే కాంస్య విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ము లక్ష్మణ్, కరగల్ల కుమార్, గుణగంటి మల్లేష్ గౌడ్, చేరాల నరసింహ, పెద్దల చక్రపాణి, వంగూరి రాజు, ఎడ్ల లింగస్వామి, ఇబ్రహీంపట్నం అంజయ్య, బాల నరసింహ, సన్నీ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల పై అధిక భారం పడుతుంది

## - పల్లా దేవేందర్ రెడ్డి

భువనగిరి జిల్లా బ్యూరో




జిల్లా హాస్పిటల్‌లో టెండర్లను పిలిచి కనీస వేతనం 26000 ఇవ్వాలి అని పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భువనగిరి జిల్లా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్స్, పేషెంట్ కేర్ కార్మికులకు కనీస వేతనం రూ.26000/- ఇవ్వాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం భువనగిరి జిల్లా హాస్పిటల్‌లో జరిగిన మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) జనరల్ బాడీ సమావేశానికి పల్లా దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భువనగిరి జిల్లా హాస్పిటల్ లో ప్రస్తుతం ఉన్న శానిటేషన్ టెండర్ కాలపరిమితి ఆగస్టు నెలతో ముగిస్తుండడంతో వెంటనే కొత్త టెండర్లను పిలిచి కనీస వేతనం ప్రతి కార్మికునికి 26,000 వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమాజంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగకపోవడం చాలిచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు సంవత్సరాలకొకసారి మార్చాల్సిన కనీస వేతన చట్టాలు 10 సంవత్సరాలు పైగా తెలంగాణ రాష్ట్రంలో మార్చకపోవడం వల్ల కార్మికులు కనీస వేతనాలకు నోచుకోవడం లేదని అన్నారు. తక్షణమే కనీస వేతన చట్టాలు సవరించి హాస్పిటల్ కార్మికులకు 26 వేల రూపాయల వేతనం వచ్చే విధంగా కొత్త టెండర్లలో పొందుపరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని దేవేందర్ రెడ్డి కోరారు. జిల్లాకు మెడికల్ కళాశాల వచ్చినప్పటికీ కార్మికుల సంఖ్య పెంచనందున కార్మికులపై అధిక భారం పడుతుందని ఆరోపించారు. వెంటనే షిఫ్ట్‌ల విధానాన్ని అమలు చేసి పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని, పండుగ జాతీయ సెలవులు అమలు చేయాలని దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ మెడికల్ కాంటాక్ట్ కార్మికులు గుండు వాణి, మేడబోయిన లక్ష్మమ్మ, జెర్రిపోతుల కమలమ్మ, నీలం నరసింహ, బట్టుపల్లి లావణ్య, బట్టు కృష్ణవేణి, భారతమ్మ, నాగరాణి, శారద, విజయలక్ష్మి, పద్మ, డిమాండ్ చేశారు.

# సిపిఐ జిల్లా కౌన్సిల్‌లో చిట్యాలకు పెద్దపీట









చిట్యాల, మేజర్‌న్యూస్ : సిపిఐ 23వ జిల్లా మహాసభలు దేవరకొండలో జరుగగా చిట్యాల మండలానికి చెందిన ముగ్గురికి జిల్లా కమిటీలో చోటు లభించింది. మండలంలోని గుండ్రాంపల్లికి చెందిన గీతా పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగే సైదులు, చిట్యాల పట్టణానికి చెందిన మండల కార్యదర్శి ఎండి అక్బర్‌లు జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా గుండ్రాంపల్లికి చెందిన అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య ప్రత్యేక ఆహ్వానితులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిట్యాల మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నేతృత్వంలో బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

# ఘనంగా గోరింటాకు ఉత్సవాలు




చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ కేంద్రంలో ఉన్న గ్రీన్ గ్రో ఉన్నత పాఠశాలలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు కలిసి తమ చేతికి ప్రకృతి సిద్ధంగా వచ్చిన గోరింటాకును అలంకరించుకున్నారు ఉపాధ్యాయులు గోరింటాకు విశిష్టతను విద్యార్థులకు తెలియజేస్తూ ఆషాడమాసంలో మాసంలో గోరింటాకు పెట్టుకోవడం వల్ల వర్షాకాలంలో వచ్చే అనారోగ్యాలు గోరింటాకు ద్వారా వాటి ప్రభావాన్ని తగ్గించవచ్చు అని, ఆయుర్వేద శాస్త్రంలో గోరింటాకు ఎంతో విశిష్టత ఉందని, దీనివల్ల మానవ శరీరంలో ఉన్నటువంటి వేడిని, అనారోగ్య సమస్యలను మరియు రక్తప్రసరణ వంటి వాటిని గోరింటాకు ఉపయోగపడుతుందని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల్లో వార్డు ఆఫీసర్

# కార్యాలయాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో, ఆలేరు పట్టనంలో వార్డు ఆఫీసర్ కార్యాలయాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నేలికంటి సత్యం ప్రారంభించారు. యాదగిరిగుట్ట పట్టణంలో మొదటి వార్డు ఆఫీసర్ కార్యాలయం, ఆలేరు పట్టణంలోని బహదూర్ పేట 6వ వార్డులో వార్డు ఆఫీసర్ కార్యలయాన్ని ప్రారంభించారు. వార్డు ఆఫీసర్ కార్యాలయం వేదికగా మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో వార్డు కార్యాలయలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రతి మున్సిపాలిటీ వార్డులను అభివృద్ధి చేయాలని ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని ఈ వేదికగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటరు. ఈ కార్యక్రమంలో అరుణ గౌలికర్ రాజేష్, చీర శ్రీశైలం, ముక్కర్ల మల్లేష్ యాదవ్, బందార బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు, పరిసరాల

# పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎర్ర పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల ఆరోగ్య శాఖ అధికారులు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత పై గురువారం విద్యార్థులకు సిహెచ్ఓ చరణ్ నాయక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమలు స్థావరాన్ని ఏర్పాటు చేసుకుని ఉండి అవి కుట్టడం వలన మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా వంటి వ్యాధులు సంభవిస్తాయని,అవి ఒకరి నుండి మరొకరికి కుట్టడం ద్వారా వ్యాపింపజేస్తాయని, వర్షాకాలంలో నీరు కలుషితం కావడం వలన, కలుషితమైన ఆహార పదార్థాలు ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన విరోచనాలు, బంక విరోచనాలు, కలరా వంటి రోగాలు ప్రభలే అవకాశం ఉన్నందున వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత తప్పక పాటించాలని వేడివేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని కాచి చల్లార్చిన పరిశుభ్రమైన నీటిని తాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం ముత్తయ్య, ఎంఎల్ హెచ్పి సుమాంజలి, హెచ్ఎ ఆనంద్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అదృశ్యం

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని ఏపూరు గ్రామంలో గల డిఈసి కంపెనీలో పనిచేయుటకు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కైలాస్ బన్సల్ తన కుటుంబ సభ్యులతో కంపనీ రూమ్‌లో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. అదే కంపెనీలో పని చేస్తున్న తన కూతురు నీలూ బన్సల్ వయసు 18 సంవత్సరాలు ఈనెల 13వ తేదీ ఆదివారం సెలవు రోజున ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయినదని తండ్రి కైలాస్ బన్సల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

# పిఆర్‌టియు టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

నూతనకల్, మేజర్‌న్యూస్ : పిఆర్‌టియు టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ డిఏలను వెంటనే ఇవ్వాలని, సిపిఎస్ ను రద్దు చేయాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్‌తో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయుల లాగానే సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గోదేషి దయాకర్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమాని పిఆర్టియు టీఎస్ మండలశాఖ అధ్యక్షులు ఇరుగు సోమయ్య, ప్రధాన కార్యదర్శి ఉప్పు నాగయ్యల ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఆయా పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదును చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు చవగాని వెంకటయ్య, గుండ గాని శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ ఉపాధ్యక్షులు మన్నే వెంకన్న, రాష్ట్ర కార్యదర్శి శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు గొలుసు వెంకన్న, రమేష్ రెడ్డి, మేడ సాయిలు, జిల్లా కార్యదర్శి మామిడి సురేందర్, సామ ఇంద్రారెడ్డి, వెంకన్న, సుధాకర్, నాగరాజు, వంశీ రెడ్డి, సమత తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# భారత రాజ్యాంగం చాలా గొప్పది

## - ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రపంచ రాజ్యాంగలలో అత్యంత గొప్ప రాజ్యాంగం భారత రాజ్యాంగమని మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం తెలుగు పుస్తక ప్రతిని అందజేసిన సందర్భంగా మాట్లాడతూ ప్రపంచ దేశాలు భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తుయని చెప్పారు. రాజ్యాంగంలో పొందుపరచిన అంశాలు ఇప్పటికీ అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగకరంగా వున్నదని చెప్పారు. రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను ప్రతి ఒక్కరూ చదవి అవగాహన చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం నల్గొండ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్‌నాయక్, ఎల్.హెచ్.పిఎస్ జిల్లా అధ్యక్షులు సిద్దు నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శేఖర్ రెడ్డి శంకర్ రెడ్డి, దాస్య నాయక్, బాలోజినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సాన్వి, శ్రీజలను ఆశీర్వదించిన నాగిరెడ్డి



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని ముకుందాపురం వాస్తవ్యులు బారాది శేఖర్ సంధ్యల కుమార్తెలు సాన్వి, శ్రీజల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమం గురువారం నాడు సూర్యాపేట ఫంక్షన్ హాల్‌లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, యంయస్ విద్యా సంస్థల సీఈవో యస్.యస్. రావు.ఈ కార్యక్రమంలో సిపియం గ్రామశాఖ కార్యదర్శి సరికొండ నాగరాజు మాజీ ఉప సర్పంచ్ పనస నాగేశ్వర రావు, రణబోతు అప్పిరెడ్డి, నర్రా నవీన్ రెడ్డి, దాసరాజు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం

మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో ఉన్న ఇందిరా వృద్ధాశ్రమంలో గురువారం హుజూర్‌నగర్ మండలం పరిధిలోని సింగారం గ్రామానికి చెందినగూడెం సాయి గోపాల్ పుట్టినరోజు సందర్భంగా సాయి సతీమణి శరణ్య, భాను ప్రకాష్ శర్మ నాగలక్ష్మి ఇందిరా అనాధాశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, ఇన్చార్జి జ్యోతి, సిబ్బంది అనాధలు పాల్గొన్నారు.



# ఆలయంలో నిత్యారాధనలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్యారాధనలు శాస్త్ర యుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవ మూర్తులకు అభిషేకించి అర్చించారు. వేదమంత్రాలతో ఆలయంలో సుదర్శన నారసింహ హోమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురువారం వివిధ కైకర్యాలలో వచ్చిన ఆదాయం 12,95,248.

# గోడకొండ్లలో పల్లకి సేవ

## వరుణ దేవుడు కరుణించాలి

## వేణుగోపాల్ స్వామి గుడి చైర్మన్ అల్వాల జంగయ్య గౌడ్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గోడకొండ్ల గ్రామంలో రచ్చబండ దగ్గర పల్లకి సేవ నిర్వహించారు. వరున దేవుడు కరుణించి పాడిపంటలు పండాలని ,రైతులు సుభిక్షంగా ఉండాలని ఆ దేవుని ప్రార్థించి ప్రత్యేక పూజలు వేణుగోపాలస్వామి గుడిలో నిర్వహించినారు. శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ చైర్మన్ అల్వాల జంగయ్య గౌడ్ మరియు కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామ పెద్దలు మద్దెల కృష్ణ, కృష్ణయ్య, పూజారి ప్రవీణ్ శర్మ, శ్రీకాంత్ శర్మ, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేత

రాజపేట, మేజర్‌న్యూస్ : సింగారం గ్రామానికి చెందిన కటికల తార గతేడాది ప్రమాదవశాత్తు పాము కాటుతో మరణించగా మహిళ సమ భావన సంఘం (శ్రీనిధి) నుండి రూ.10 లక్షల ఇన్సూరెన్స్ మంజూరు అయ్యింది, ఇట్టి చెక్కును గురువారం ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా చెక్కు ను తారా భర్త కటికల కిష్టయ్యకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగిరెడ్డి,శ్రీనిధి మేనేజర్, ఏపీఎం, సీసీలు,వివో అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# సాయి సన్నిధిలో ప్రత్యేక పూజలు







చింతపల్లి, మేజన్యూస్ : చింతపల్లి సాయిసన్నిధిలో ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితుల దుష్ట మానవ ప్రయత్నంగా సాయి సన్నిధిలో గురువారము ఉదయం నుండి వరుణ్ యాగం వరుణ హెూమం వరుణ జపం, మధ్యాహ్నం సహస్త్ర ఘటాభిషేకం భక్తులచే బాబాకి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు, రైతులు, పురోహితులు, భక్తులు తదితరులు ఉన్నారు.

# గ్రామీణ అభివృద్ధి పనుల పరిశీలన





నూతనకల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి కేంద్రం నుండి నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం అధికారులు సలీం కుమార్, సలేమూన్‌లు పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్, లైన్ డెవలప్మెంట్ పనులు 2022-23 నుండి 2024-2025 వరకు జరిగిన పనులను గురువారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అధికారులు గ్రామంలో నిర్వహించిన అభివృద్ధి పనులను అన్నింటిని పరిశీలించి చూడడంతోపాటు నర్సరీని, రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటుతున్న కార్యక్రమాన్ని పరిశీలించి చూశారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సునీత, ఎంపీఓ శశికళ, ఏపీఓ శ్రీరాములు, ఏపీఎం రమణాకర్, పంచాయతీ కార్యదర్శులు వెంకన్న, గంగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో ఆకస్మిక తనిఖీలతో హడలెత్తించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్

- ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, ఎరువుల దుకాణాలలో తనిఖీలు
- ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన కలెక్టర్
- సుమారు నాలుగు గంటల పైగా తనిఖీల్లో పాల్గొన్న కలెక్టర్



100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందాలాల్

కోదాడ, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ గురువారం కోదాడలో ఆకస్మిక తనిఖీలతో అధికారులను హడ లెత్తించారు. కోదాడ ప్రభుత్వాసుపత్రి, బాలుర జడ్పీ ఉన్నత పాఠశాల, మైనార్టీ గురుకుల కళాశాల, ఫర్టిలైజర్ షాపులలో, కోదాడ తాసిల్దార్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. ఒక దగ్గర తనిఖీ చేసిన కలెక్టర్ మళ్లీ ఎక్కడికి వెళ్తారో అధికారులకు తెలియని పరిస్థితి. కలెక్టర్ కార్ వెనకాల వారి వాహనాలు పరుగులు తీశాయి. సుమారు 4 గంటల పైగా కోదాడ పట్టణంలో కలెక్టర్ తనిఖీలు జరిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల తనిఖీలలో ఉపాధ్యాయుడుగా, అధ్యాపకుడిగా విద్యార్థుల శక్తి సామర్థ్యాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో తనిఖీల సమయంలో గైనకాలజిస్టు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడికక్కడ తనిఖీలు చేస్తూ అధికారులకు సూచనలు చేశారు.



ఆసుపత్రిలో ఓపి రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

**కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ**

కలెక్టర్ ముందుగా కోదాడ పట్టణంలో నిర్మాణంలో ఉన్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను పరిశీలించారు. ప్రభుత్వ 30 పడకల దవాఖానాను పరిశీలించారు. ఓపి రిజిస్టర్లు పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు, గైనకాలజిస్ట్ పద్మావతి లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిని పరిశీలనకు వచ్చిన ప్రతిసారి గైనకాలజిస్ట్ విధులలో కనిపించడం లేదని ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ దశరథ్‌ను నివేదిక నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఔషధాల స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. అన్ని రకాల పేషెంట్లకు మందులు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రసూతి గదిలో సాధారణ ప్రసవాలు ఎన్ని జరిగాయి. డ్యూటీ డాక్టర్‌ను వైష్ణవిని అడిగి తెలుసుకున్నారు. అక్కడ సాధారణ ప్రసవం అయిన రెడ్లకుంట గ్రామానికి చెందిన ముత్యాల శిరీషతో కలెక్టర్ మాట్లాడారు. డాక్టర్లు వైద్యం సరిగా నిర్వహిస్తున్నారా, సకాలంలో మందులు అందజేశారా, పుట్టిన బాబుకు వ్యాక్సినేషన్ చేశారా లేదా అని శిరీషను కలెక్టర్ అడిగారు. అక్కడనుండి కొత్తగా ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ రూమును పరిశీలించారు. కొత్త బ్లాక్ కొరకు జరుగుతున్న భవన నిర్మా ణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. లేఅవుట్‌ను పరిశీలించి వారానికి ఒకసారి జరుగుతున్న పనుల యొక్క నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.



మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు బోధిస్తున్న కలెక్టర్ తేజస్ నందాలాల్

**విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించేందుకు కృషి చేయాలి**

ఆగస్టు 15 నాటికి జిల్లాలోని అన్ని పాఠశాలల్లోని విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కోదాడ పట్టణంలోని జడ్.పి. హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు 10వ తరగతి విద్యార్థుల పఠ న నైపుణ్యాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను తనిఖీ చేసి, గత సంవత్సరం నిర్వహించిన కార్యక్రమాలను, ఈ విద్యా సంవత్సరం నిర్వహించే యాక్షన్ ప్లాన్‌ను పరిశీలించారు. బేస్ లైన్ టెస్ట్ ఫలితాలను సమీక్షించి విద్యార్థుల్లో ఇంకా సామర్థ్యాల పెంపుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పాఠశాలలో 20 లక్షలతో నిర్మించబడుతున్న ప్రత్యేక కంప్యూటర్ ల్యాబ్ పనుల పురోగతిని, నూతనంగా నిర్మి స్తున్న గదుల నిర్మాణాన్ని పరిశీలించారు. బాలికలకు ప్రత్యేకంగా టాయిలెట్ల నిర్మాణానికి 7 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ వాటి నిర్మాణానికి ఆదే శించారు. అలాగే బాలుర టాయిలెట్స్ నిర్మాణానికి, పాఠశా లలో అసంపూర్తిగా నిర్మించ బడి ఉన్న తరగతి గదులను పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవడానికి ఇంజ నీరింగ్ శాఖ వారికి పలు సూచనలు చేశారు. ప్రత్యేకంగా బడి తోటను పరిశీలించి దాని అభివృద్ధి గురించి పలు సూచనలు చేస్తూ పాఠశాలలో పెద్ద ఎత్తున మొక్కలను నాటి సంరక్షించాలని, అందుకు గాను మున్సిపల్ శాఖ సహకారాన్ని తీసుకోవాలని సూచించారు.

**మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల తనిఖీ**

కోదాడలో మైనార్టీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ తేజస్నందలాల్ సందర్శించి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరము ఏంపిసి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి సామర్థ్యాలను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కళాశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఎలా చదువుతున్నారు. కళాశాలలో భోజనం సరిగా ఉంటుందా పాఠాలు అర్థమవుతున్నాయా, ఏమైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వారిలో విద్య పట్ల ప్రేరణ, ఆసక్తి కలిగేలా ఉద్బోధించారు. పాఠశాల హాస్టల్ నిర్వహణను పరిశీలించారు. స్టోర్ రూమ్ నందు బియ్యం, కూరగాయలను పరిశీలించి మెను ప్రకారం వండిన అన్నం, కూరలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి విద్యార్థులతో గ్రూప్ ఫోటో దిగారు.

**మున్సిపల్ కార్యాలయం కోసం అద్దె భవనాన్ని పరిశీలించిన కలెక్టర్**

కోదాడ పట్టణములో నూతన మున్సిపల్ కార్యాలయం కడుతున్న సందర్భంగా పాత కార్యాలయాన్ని ఏంఎన్ఆర్ స్కూల్ లోకి మార్చుట కోరకు స్కూల్ భవనాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు.

**ఆర్ అండ్ బి నూతన భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి**

కోదాడ పట్టణంలోనూతనముగా నిర్మిస్తున్న రోడ్లు, భవనాల కార్యాలయా పనులను సందర్శించి, భవనాన్ని నాణ్యాతతో సకాలములో పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో కలెక్టర్ వెంట ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ కమీషనర్ రమాదేవి, ఆర్అండ్‌బీ అధికారులు, తాసిల్దార్ వాజిద్ అలీ, డిసిహెచ్ ఎస్.వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి సలీం షరీఫ్, మైనారిటీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ మాధురి తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారికి తిరుప్పావడ సేవ



**భువనగిరి జిల్లా బ్యూరో**

జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామి వారిని ఆర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు శ్రీవారిని నయనానంద కరంగా దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# విద్యాభివృద్ధికి 'గాజా'చేయూత




చిట్యాల, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే పిల్లల అభ్యున్నతికి చేయూతనివ్వాలన్నదే 'గాజా' సంస్థ లక్ష్యమని చీఫ్ మేనేజర్ వి.జనార్దన్ పేర్కొన్నారు. చిట్యాల పురపాలిక పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఇరవైఅయిదు డ్యుయల్ డెస్క్ బెంచీలను, ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగులను, జామెట్రీ బాక్సులను,నోట్ పుస్తకాలను హైదరాబాద్‌కు చెందిన గాజా ఇంజనీరింగ్ ప్రైవేటు లిమిటెడ్ వారు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆ సంస్థ చీఫ్ మేనేజర్ వి.జనార్దన్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో రూపుదిద్దుకుంటుందని ప్రతి విద్యార్థి దేశం గర్వించేలా ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. తనకు విద్యార్థి దశలో చదువు నేర్పిన గురువు సామాజికవేత్త డాక్టర్ కోణం శ్రీనివాస్ ప్రేరణతోనే పాఠశాల విద్యార్థులకు తమ వంతు సహకారం అందించామన్నారు. ఉపాధ్యాయులు గురుతరమైన బాధ్యత ను నిర్వర్తిస్తూ విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తే తమ సంస్థ నుంచి మరింత చేయూత లభిస్తుందన్నారు.డాక్టర్ కోణం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్నత స్థాయిలో ఉన్న జనార్దన్ బాల్యంలో ప్రేరణ కలిగించి ప్రోత్సహించిన ఉపాధ్యాయుడిని తనను గుర్తు పెట్టుకుని ఈ పాఠశాలలో దాతృత్వాన్ని చాటుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఇలాంటి శిష్యులు ఉపాధ్యాయుడిగా తన కర్తవ్యాన్ని ఎప్పటికప్పుడు గుర్తు చేస్తూ స్ఫూర్తిని నింపుతున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి సత్తయ్య, ఎ.పద్మజ, గాజా సంస్థ ప్రతినిధులు ఎన్.సాంబమూర్తి, జి.అప్పలకొండ, ఉపాధ్యాయులు కంచరకుంట్ల సుధాకర్ రెడ్డి, బాదం భిక్షపతి, ఎన్.సైదులు, జె.మంజుల, సిహెచ్.శంకర్, ఎండి.సాదిక్, పాల్గొన్నారు. అనంతరం గాజా సంస్థ ప్రతినిధులకు మెమొంటోలు అందజేసి శాలువాలతో సత్కరించారు.

# సాగర్ ఎడమకాల్వకు వెంటనే నీటివిడుదల ప్రకటన చేయాలి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌ః సాగర్ ఎడమ కాల్వకు వెంటనే నీటివిడుదల ప్రకటన చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ ఆయకట్టులో వానాకాలం పంటకు సరిపడా నీరు సమృద్ధిగా వచ్చిందని, ఇప్పటికే నియోజక వర్గంలో సాగర్ ఆయకట్టు కింద సాగు అయ్యే భూములలో వేలాది ఎకరాల్లో వరి నాట్లు వేసేందుకు బావులు,బోర్ల ఆధారంగా ఉన్న రైతులు నార్లు పోసుకున్నారని అన్నారు. ఎండలు తీవ్రంగా ఉండటంతో భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందన్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టామని రైతులు ఆందోళనలో ఉన్నారన్నారు. వెంటనే సాగర్ ఎడమకాల్వకు నీటిని విడుదల చేసేందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవ తీసుకుని రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

# మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికలు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌ః మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 105 మంది ఫోటో,వీడియో గ్రాఫర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా మర్సకట్ల శ్రీకాంత్‌కు 76 ఓట్లు, ఇందిరాల రవికుమార్‌కు 29 ఓట్లు పోలైనట్లు 47 ఓట్ల మెజార్టీతో శ్రీకాంత్ గెలుపొంది నట్లు ఎన్నికల కమిటీ చైర్మన్ చేపూరి లక్ష్మణ్ ప్రకటించారు. ఎన్నికల్లో శ్రీకాంత్ గెలుపొందడం పట్ల జిల్లా అధ్యక్షులు కూకట్ళపల్లి లాలయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్‌ఎస్‌ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌ః ఎన్‌ఎస్‌ఎస్ స్పేస్ సెటిల్మెంట్ టాలెంట్ టెస్ట్ 2025లో ద్వితీయ బహుమతి సాధించిన స్థానిక శ్రీ చైతన్య పాఠశాల బ్రాంచ్ విద్యార్థులను ప్రిన్సిపల్, విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం అభినందించారు. ఈ సందర్భంగా పసుఇన్సిపల్ సత్యనారాయణ మాట్లాడుతూ అమెరికాలోని ఎన్‌ఎస్‌ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ 2025లో జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి ఎంబార్గ్లో ప్రాజెక్టు అందుకోవడం అభినందనీయమన్నారు. ప్రాజెక్టును విజయవంతంగా సాధించిన విద్యార్థులు జాన్‌పాల్, హర్షిత్‌వర్మ,శశాంక్,లక్ష్మీదీపక్,పార్థు , సాత్వికొరెడ్డి, షణ్ముఖేజుష్‌లను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, ఏపిఎం సుజిత,కోఆర్డినేటర్ వె ంకట్, డీన్ విజయ కృష్ణ,నాసా ఇంచార్జి శ్రీదేవి పాల్గొన్నారు.

# ఎన్నికల సామగ్రితో సిద్ధంగా ఉండాలి

## పంచాయతీరాజ్ శాఖ

***నల్గొండ జిల్లా బ్యూరో***

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని పంచాయతీరాజ్ శాఖ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు విధించిన డెడ్‌లైన్ సెప్టెంబర్ 30లోపు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేలా సన్నాహాలు చేయాలని చెప్పింది. అన్ని జిల్లా పరిషత్ సీఈవోలు, పంచాయతీ అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయి ఎన్నికల సామగ్రితో సిద్ధంగా ఉండాలని పేర్కొంది.

# కెజీబివి మహిళా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం



మేళ్లచెర్వు,మేజర్‌న్యూస్‌ః కెజీబివి మహిళా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని పిఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ అన్నారు. పీఆర్టీయూ క్యాంపెయిన్‌లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని కెజీబివి, మండల పరిధిలోని కందిబండ గ్రామంలో జడ్‌పిటిఎచ్‌ఎస్ పాఠశాలలను ఆయన పిఆర్టీయూ నాయకులతో కలసి సందర్శించి ఉపాధ్యాయులకు పీఆర్టీయూ సభ్యత్వాలను అందచేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల బాధ్యులు నర్సింహారెడ్డి, కోటేశ్వరరావు,రవికుమార్, శ్రీను నాయక్, పప్పులు శ్రీను, కొమ్ము శ్రీను, లింగారావు, పిఆర్టీయూ మాజీ అసోసియేట్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో దున్న మృతి

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌ః విద్యుదాఘాతంతో దున్నపోతు మృతి చెందిన ఘటన గురువారం మున్సిపాలిటి పరిధిలోని 5 వ వార్డు నరసయ్యగూడెంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే ఉమ్మడి సైదమ్మ మేత కొరకు దున్నపోతును చెరువుకుంటపైన బావి దగ్గరకు తీసుకవెళ్లగా అక్కడ కింద పడివున్న విద్యుత్‌తీగను తొక్కడంతో దున్నపోతు అక్కడికక్కడే చనిపోయిందని, సుమారు దాని విలువ రూ. 70 వేలు ఉంటుందని రైతు సైదమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.



# మహిళలు ఆర్థికంగా ఎదిగి బలోపేతం అవ్వడమే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మహిళలు ఆర్థికంగా ఎదిగి బలోపేతం అవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా ఆలేరు నియోజగవరం లోని ఆలేరు పట్టణంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వై.ఎస్.ఎన్.ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఏ సంక్షేమ కార్యక్రమం మొదలుపెట్టిన ముందుగా మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు చేయడమే ముఖ్యమంత్రి గారి ఆలోచన అని అందుకు ప్రతి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమానికి మహిళలకే అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వం వచ్చాక మహిళలకు అనేక రంగాలలో ముందు ఉంచామని, మహిళలకు వడ్డీ లేని రుణాలు, నియోజకవర్గంలో 50 శాతం ఐ. కే. పి సెంటర్‌లు కూడా మహిళల కే ఇవ్వడం జరిగిందన్నారు. ఇవన్నీ మహిళలతోనే సాధ్యమన్నారు.ప్రభుత్వం వచ్చిన మొదటిలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు. మహిళలకు 200 ఉచిత కరెంట్, 500 రూపాయలకే వంట గ్యాస్ ఇచ్చి మహిళలను ముందుకు తీసుకెళ్తున్నారన్నారు.మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం బస్సుల యాజమాన్యులుగా మహిళలను చేయబోతుందన్నారు. పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్ల ద్వారా అన్ని రంగాల్లో మహిళలు ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారు. కరెంటు ఉత్పత్తి అయ్యేందుకు సోలార్ పవర్ ప్లాంట్లు మహిళలకు ప్రభుత్వమే భూమి ఇచ్చి అలకేషన్ చేసి మహిళలను చేయాలని ముఖ్యమంత్రి ఆలోచన అని అన్నారు. మహిళా సంఘాలు బలోపేతం చేయడానికి గతంలో 18 నుంచి 20 సంవత్సరాలు ఉంటే ఈ ప్రభుత్వం వచ్చాక ఇప్పుడు 15 నుంచి 62 సంవత్సరాల వరకు సభ్యత్వం ఇస్తున్నామన్నారు. ఏమైనా ప్రమాదం జరిగితే 10 లక్షలు మహిళలకు ప్రమాద బీమా కింద ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఎవరైనా చనిపోతే బ్యాంకులో రుణం ఉన్న కూడా ప్రభుత్వమే కట్టి మహిళలకు పెద్ద పీట వేయడానికి ప్రభుత్వం మహిళలను ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు కూడా మహిళల పేరు మీదనే ఇచ్చామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు అతి పేద రికం తో ఉంటే మహిళా సంఘాల ద్వారా లోన్ లు ఇచ్చే గొప్ప కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్తున్నారు. బేస్మెంట్ లెవెల్ పూర్తయిన వెంటనే లక్ష రూపాయలు ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, తదుపరి పిల్లర్ లెవెల్,స్లాబ్ లెవెల్ పూర్తయిన తర్వాత డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. ఇల్లు త్వరగా పూర్తి చేసుకున్న వారికి గృహప్రవేశానికి నూతన వస్త్రాలు పెట్టి గొర్రె పొట్టేలు ఇస్తున్నానని అందుకు లబ్ధిదారులు త్వరగా ఇల్లు పూర్తి చేసుకోవాలన్నారు. ఇంట్లో మహిళ ఆర్థికంగా పెరిగితే కుటుంబం అంతా సంతోషంగా ఉంటారన్నారు. ప్రభుత్వం ప్రతి పేద వారు కడుపు నిండా తినాలనే లక్ష్యంతో కొత్త రేషన్ కార్డులు కూడా ఇచ్చామన్నారు. ఎమ్మెల్సీ నెల్లకంటి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చాక మహిళల కోసం అనేక పథకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు.కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్నదని,సమగ్ర అభివృద్ధి జరగాలంటే ముందుగా మహిళా అభివృద్ధి జరగాలని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తూ ఆర్థికంగా ఎదగాలన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఇంత ఘనంగా నిర్వహించుకుంటున్నామంటే మహిళలకే ప్రభుత్వం అన్ని రంగాలలో అధిక ప్రాధాన్యమిస్తుందని తదనగుణంగా మహిళలు ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి సంక్షేమ పథకంలో మహిళలను భాగస్వామ్యం చేస్తుందన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మహిళలు కాంట్రాక్టర్ గా మారి నిర్మాణాలు చేపట్టారన్నారు. పలు అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, అద్దె బస్సులు, స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ వంటి సంక్షేమ పథకాలు మహిళలకు ఇవ్వడం నిదర్శనం అని అన్నారు. మహిళ సంఘాల కి లోన్ భీమా, ప్రమాద బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించిందన్నారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సెర్ఫ్ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ చేసిన వివరాలు మహిళ సంఘ సభ్యులకు వడ్డీ లేని రుణాలు : 1,44,20,489/- చెక్కును, స్వయం సహాయక సంఘ సభ్యురాల నామిని (కటికల కిష్టయ్య)కు ప్రమాద బీమా రూ.10,00,000లక్షల చెక్కును ఆలేరు నియోజకవర్గం మహిళా సభ్యులకు బ్యాంకు రుణాలు:: 51,77,26,000/- చెక్కును మహిళా సంఘ సభ్యులకులోన్ బీమా క్లెయిమ్స్:11,53,008/- గల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న కలెక్టర్ నంద లాల్ పవార్.



# రెవిన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

**- రెవిన్యూ పరంగా భూభారతిలో ఎలాంటి తప్పిదాలు జరగవద్దు - జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్**



కోదాడ తాసిల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తులను పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందా లాల్

కోదాడ, మేజర్‌న్యూస్ : భూభారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రెవెన్యూ పరంగా భూభారతిలో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా త్వరగా పరిష్కరించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కోదాడ తహసిల్దార్ కార్యాలయాలో సిబ్బందితో సమావేశం ఏర్పాటుచేసి భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును భూభారతిలో తప్పక నమోదు చేయాలన్నారు. కోదాడలోని 12 రెవెన్యూ గ్రామాల్లో ఆర్ఐ రాజెష్ 6 రెవిన్యూ గ్రామాలు, జగదీష్ 6 రెవెన్యూ గ్రామాలు వారి బ్రందాలు పరిశీలన చేస్తున్నాయని స్థానిక అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. 413 దరక్తాస్తులు సదాబైనామకు రాగా, 205 మంది రైతులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని, వాటిలో ఇప్పటివరకు 45 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఆర్ఐ జగదీష్‌కు ఆరు రెవెన్యూ గ్రామాలలో మొత్తం 495 దరఖాస్తులు రాగా దీనిలో సదాబైనా మాకు 128 వచ్చాయని, 313 నోటీసులు రైతులకు జారీ చేయడం జరిగిందని ఇంకా 54 మందికి నోటీసులు జారీ చేయవలసి ఉందని ఇప్పటివరకు 20 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. మిగిలిన దరఖాస్తుదారులకు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. భూభారతి, రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను సాధ్యమనంత త్వరగా పరిష్కరించి పెండింగ్ లేకుండా డిస్పోజ్ చేయాలన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మండల తహసీల్దార్ లాగిన్‌లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పాత రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆనంతరం సిబ్బందికి సమస్యలు ఉంటే తెలపాలన్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, తహసీల్దార్ వాజీద్ ఆలి, సిబ్బంది పాల్గొన్నారు.

**ఎరువుల దుకాణంలో కలెక్టర్ అకస్మిక తనికి**

కోదాడ పట్టణంలోని మేళ్లచెరువు రోడ్డులో కల చంద్రకళ ఫెర్టిలైజర్ షాపును కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. అక్కడ ఉన్న యూరియా డిఏపి ఇతర స్టాకును పరిశీలించారు. యూరియా డిఏపీలను రైతులకు ఎంతకు అమ్ముతున్నారో తెలుపవలసిందిగా దుకాణ యజమాని పూర్ణచంద్రరావుని కలెక్టర్ అడగగా, యూరియాను 266, డిఏపి 1,350 రూపాయలకి అమ్ముతున్నట్లు ఆయన కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. అలాగే రైతులకు అందిస్తున్న బిల్ బుక్‌లను, రసీదులను పరిశీలించారు. ఎక్కువగా ఇక్కడ అమ్ముతున్న విత్తనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని, సకాలంలో ఎరువులను అందజేయాలన్నారు. వ్యవసాయ అధికారి ఎప్పటికప్పుడు నిల్వలను పరిశీలించి రైతులకు ఎలాంటి లోటు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ, ఏవో రజిని అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న కలెక్టర్ నందలాల్ పవర్

# అగ్నిమాపక కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల







యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో అగ్నిమాపక కేంద్ర కార్యాలయాన్ని లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ నెలకంటి సత్యం, జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రారంభించారు. అగ్నిమాపక పోలీసులు అందజేసిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఆ తర్వాత అగ్నిమాపక వాహనాలను, పనిముట్లు, పరికరాలు, మిషన్లను పరిశీలించారు. అనంతరం సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఎక్కడ ప్రమాదం జరిగిన విపత్తులు ఎదురైన మొదటగా స్పందించే శాఖ అగ్నిమాపక శాఖ, ఈ అగ్నిమాపక శాఖ ఉన్న పేరును 2009 లో రాష్ట్ర విపత్తులు స్పందన , అగ్నిమాపక శాఖగా పేరు మార్చారు. ఇటువంటి ప్రముఖ పుణ్యక్షేత్రంలో ఇలాంటి భవనాన్ని డొనేట్ చేసిన పలు సంస్థలకు అభినందనలు తెలిపారు. తమ సంస్థ సంపాదించిన దాంట్లో విపత్తుల సమయంలో ప్రాణాలకు ప్రాణంగా పెట్టి పోరాడే వీరికి ఇలాంటి భవనం నిర్మించి ఇవ్వడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటుకు శంకుస్థాపన



చింతలపాలెం, మేజర్‌న్యూస్ : మండలంలోని వజినేపల్లి గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటుకు గురువారం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి మాట్లాడు తూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూ.20 లక్షలు మంజూరు చేయించడంతో హెల్త్ సెంటర్‌కు శంకుస్థాపన చేసుకోవడం అభినంద నీయమని హర్షం వ్యక్తం చేశారు. హెల్త్ సెంటర్ ఏర్పాటు కోసం అవసరమైన స్థలాన్ని సాముల గురువారెడ్డి దంపతులు ఇవ్వడాన్ని నాయకులు ప్రశంసించారు. గ్రామ ఆరోగ్య పరిరక్షణ కోసం ఈ హెల్త్ సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్‌రెడ్డి, పరిమి రాంబ్రహ్మం, రాంరెడ్డి, చిన్నపరెడ్డి, వెంకట నాగిరెడ్డి,లాజర్, అంజిరెడ్డి, పుల్లారెడ్డి, బక్కయ్య, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టకు

# ఎంఎంటీఎస్ రైలు పనులు ప్రారంభం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గురువారం యాదగిరిగుట్ట పట్టణంలో ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ మాట్లాడుతూ భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాల యొక్క ప్రజలు ఎన్నో ఏళ్ళుగా నిరీక్షిస్తున్న ఎంఎంటీఎస్ రైలు కల తీరింది. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఘట్కేసర్ నుండి రాయగిరి వరకు సుమారు 33 కిలోమీటర్లు ఎంఎంటీఎస్ రైలు పనులను ప్రారంభించింది. దీనికిగాను 412 కోట్ల నిధులను కేటాయించి మొదటి దఫాగా 100 కోట్లను విడుదల చేస్తున్నట్టు రైల్వే శాఖ మంత్రి రమణ సింగ్ తెలిపారు. దీనివలన కేవలం రూ.20 చార్జీతో ఒక గంట సమయంలో హైదరాబాద్ నుండి యాదగిరిగుట్టకు చేరుకోవచ్చు. ఇది యాదగిరిగుట్టకి వచ్చేటువంటి భక్తులకు, చుట్టుపక్కల గ్రామాలకు ప్రయాణం ఎంతో సులువుగా ఉంటుంది. అప్పుడు ఉన్నటువంటి టిఆర్ఎస్ ప్రభుత్వం గాని ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం గానీ భూమి సేకరించకపోవడం వల్ల ఇన్ని రోజులు పనులు ఆలస్యం జరుగుతూ వచ్చాయి. ఇక లాభం లేదని కేంద్రమే పూర్తి నిధులు కేటాయించి ఈ యొక్క ప్రాజెక్టును చేయడానికి ముందుకు వచ్చింది దీనికి మేము హర్షం వ్యక్తం చేస్తున్నాం. ఈ యొక్క క్రెడిట్‌ని తమ ఖాతాలో వేసుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నించడం హాస్యస్పదంగా ఉంది. అలాగే రాయగిరి రైల్వే స్టేషన్ కూడా ఆధునికరం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మందుజు నరేష్ జెల్ల భానుచందర్ కోశాధికారి మిట్ట వీరేష్ కార్యదర్శి లు ఆలేటి కర్ణ, ఆవుల సత్యనారాయణ, పలుగుల సురేష్, సీనియర్ నాయకులు నల్ల వెంకటరెడ్డి, రంగసత్యం, బందారపు మల్లేష్, దొమ్మాట నరేష్, సుడు రాజిరెడ్డి, రుద్రాక్షనవీన్, శ్రీకాంత్ భాను, నాగేందర్ కుమార్, ప్రశాంత్ మధు, సాయి, సంద ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్న స్వరాజ్ పత్రిక పంపిణీ

## ఆహార భద్రత పై అవగాహన అవసరం



**నల్గొండ జిల్లా బ్యూరో**

ఆహార భద్రతపై అవగాహన పెంపుతోపాటు, భారత ఆహార సంస్థ సేవలను సామాన్య ప్రజల దాకా తీసుకెళ్లే దిశగా, "అన్న స్వరాజ్" పత్రికను జిల్లా అధికారులకు అందజేసే కార్యక్రమం నల్గొండలో జరిగింది. భారత ఆహార సంస్థ నల్గొండ డివిజనల్ కార్యాలయం తరపున ఏజిఎం రాఘవేంద్ర సింగ్ ఈ పత్రికను కలెక్టరేట్‌లో నల్గొండ అదనపు కలెక్టర్ (సివిల్ సప్లైస్) జె.శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఏజిఎం రాఘవేంద్ర సింగ్ మాట్లాడుతూ అన్న స్వరాజ్ పత్రిక ద్వారా ఎఫ్‌సిఐ గత ఆరు దశాబ్దాలలో దేశ ప్రజలకు అందించిన సేవలు, ముఖ్యంగా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో సంస్థ ఉద్యోగులు చేసిన విశేష సేవలు ప్రజల దృష్టికి తీసుకెళ్లడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ పత్రిక ప్రజల్లో ఆహార భద్రతపై అవగాహనను పెంచడంతోపాటు, పోషకాహారంపై దృష్టి సారించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో నల్గొండ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పత్రిక ద్వారా ప్రభుత్వ ఆహార పంపిణీ విధానాలు, పౌష్టిక ధాన్యాల ప్రాధాన్యత వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం పెంచవచ్చని అభిప్రాయపడ్డారు. జిల్లాలోని అన్ని చౌకధరల దుకాణాల డీలర్లు, పౌర సరఫరాల శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులకు ఈ పత్రికను పంపిణీ చేసి విస్తృతంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నల్గొండ జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ హరీష్, భారత ఆహార సంస్థ మేనేజర్ ఆదిమల్ల శంకర్, సంస్థ ప్రజా సంబంధాల విభాగం ఇంచార్జ్ సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు అనేక ఉన్నత పదవ్యలలో ఉన్నారు

**– ఎమ్మెల్యే కౌసర్**



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని స్థానిక ఏఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మైనార్టీస్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ హఫీజ్ వసీం అధ్యక్షతన విద్యాసామాగ్రి పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్వాన్ శాసనసభ్యులు కౌసర్ మయుద్దీన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్య ఒక్కటే ప్రగతికి మూలం అని విద్యతోనే అభివృద్ధి సాధ్యమని వారన్నారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారు ఈ సందర్భంగా అన్నారు. ఎందరో మహానుభావులు ప్రభుత్వ పాఠశాలలో చదివి అనేక పదవులలో ఉన్నారు. ఆనాడు ప్రభుత్వ పాఠశాలలలో చదివిన విద్యార్థులు ఈరోజు ప్రభుత్వ అధికారులుగా రాజకీయ నాయకు లుగా ఇతరత్రా పదవులలో ఉండి సమాజసేవలో నిమగ్నమయ్యారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న మీరు వెనుక బాటలో ఉండకుండా శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అందుకొని దేశానికి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యా సామాగ్రి అందజేస్తున్న కమిటీనీ అభినందించారు. ఇలాగే విద్యాపరంగా సేవలు అందించి పేద విద్యార్థులకు అన్ని విధాల ఆదుకోవాలని కమిటీకి సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఓవైస్ చిస్తీ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి భువనగిరి జిల్లాలో విద్యాపరంగా సేవలు అందిస్తున్న కమిటీనీ అభినందించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ డెవలప్మెంట్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ ఇఫ్తేకర్ పహీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు మజార్ అత్తర్, లయీక్ అహ్మద్ జావిద్ ఖాద్రి, మొయినుద్దీన్, అబ్దుల్ గని, సర్వర్ సుజావుద్దీన్, శంషుద్దీన్, సహిద్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు ఎంపిక నిర్మాణంలో

# అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు

**– నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి** **– ఎంపీడీవో కార్యాలయ రికార్డులు ఆకస్మిక తనిఖీ**

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నల్గొండ జిల్లా స్థాయి మొదలుకొని గ్రామ స్థాయి వరకు అధికారులు, సిబ్బంది ఎలాంటి విమర్శలు, ఆరోపణలకు తావు లేకుండా చూసుకోవాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి అన్నారు. గ్రౌండింగ్ బేస్ మెంట్ మొదలుకొని ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పూర్తి పారదర్శకత ప్రదర్శించాలని అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, దామరచర్ల ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి సంబంధిత రికార్డులను పరిశీలించి అనంతరం ఎంపీడీవో, తహసిల్దార్, మండల ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ అధికారులతో సంయుక్తంగా ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్షించారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేలా చూడాలని తెలియజేశారు. ఇండ్లు నిర్మించుకున్న వారికి నిబంధనల మేరకు వివిధ స్థాయిలలో చెల్లింపులు చేయాలని,అలాగే ఇళ్ల నిర్మాణంలో విమర్శలు, ఆరోపణలకు ఆస్కారం ఇవ్వవద్దని హెచ్చరికలను జారీ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులు వారి ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల నిబంధనలకు లోబడి ఇల్లు నిర్మించుకున్న వారికి మాత్రమే బిల్లుల చెల్లింపు జరుగుతుందని, ఈ విషయంలో లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలందరూ సహకరించాలని తెలియచేశారు.



## భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు

# కాశమల్ల రాములు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన బిజెపి శ్రేణులు



చండూర్, మేజర్‌న్యూస్ : తుమ్మలపల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కాశమల్ల రాములు అనారోగ్య కారణాలతో మరణించగా బిజెపి నాయకులు వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రాములు కుటుంబ సభ్యులను ఓదార్చి మండల, పట్టణ బిజెపి నాయకుల సహకారంతో 40,116 రూపాయలు మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు చేతుల మీదుగా దహన సంస్కారాల కోసం రాములు భార్యకు ఇవ్వడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, మాజీ సర్పంచ్ బొబ్బల మురళీ మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకులు చిలుకూరి అశోక్, రావిరాల శ్రీను, జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి, మాదగోని నాగార్జున, యువ మోర్చా రాష్ట్ర నాయకులు భూతరాజు శ్రీహరి, పట్టణ ప్రధాన కార్యదర్శి సోమ శంకర్, మండల కార్యదర్శి దాసరి శంకర్, బూత్ అధ్యక్షులు పుల్కరం నాగరాజు, నాయకులు ఎత్తపు పరమాత్మ రావు, జక్కలి నాగరాజు, జెర్రిపోతుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుని కలిసిన నేరెళ్ల అజయ్



మిర్యాలగూడ టౌన్, మేజర్ న్యూస్ : బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావుని కలిసిన సందర్భంగా బీజేవైఎం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ల అజయ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని అందరికీ రుణాలు ఇచ్చే విధంగా, అదేవిధంగా గతంలో అప్లై చేసుకున్న వారి యొక్క అప్లికేషన్‌ను ఎమ్మెస్ ఎంఇ మంచి అప్రూవల్ ఇప్పించి, అన్ని నియోజకవర్గ కేంద్రాల వారిగా ప్రధానమంత్రి విశ్వకర్మ ట్రైనింగ్ సెంటర్లోని ఏర్పాటు చేయాలని విన్నవించడం జరిగింది.

# టెయిల్‌పాండ్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్

అడవిదేవులపల్లి,మేజర్‌న్యూస్ః మండలంలోని టెయిల్‌పాండ్‌ను నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి,అదనపు జిల్లా కలెక్టర్ అమిత్‌నారాయణ గురువారం సందర్శించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష నిర్వహించారు. వనమహోత్సవంలో భాగంగా కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమంలో హౌసింగ్ పిడి రాజ్‌కుమార్,ఎంపిడివో మాతంగి రమేష్, తహసీల్దార్ రాగ్యానాయక్, ఎంపివో ఎం.డి మోసిన్‌బిన్ అహ్మద్, హౌసింగ్ ఏఈఈ శోభ, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

